ప్రజాశక్తి
సోమవారం 20 మే 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రత

- విజయోత్సవాలకు అనుమతి లేదు
- పెట్రోలు, డీజిల్‌ను బాటిల్స్‌లో పోయొద్దు
- రెచ్చగొట్టే చర్యలకుపాల్పడితే కేసులు
- జిల్లాలో 144, 30 సెక్షన్ల అమలు
- వాహనాలతో అధిక శబ్దం చేస్తే స్వాధీనం
- గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో, చుట్టు పక్కల ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గుంటూరు జిల్లా ఎస్‌పి తుషార్ దూడి చెప్పారు. ఈ అంశంపై ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమావళి ప్రకారం జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్‌ను విడిగా బాటిల్స్‌లో పోయడం నిషేధమని , ఏ పెట్రోల్ బంక్‌లో అయినా నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని, ఓట్ల లెక్కింపు రోజున ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలుంటాయన్నారు. బాణ సంచాలు నిల్వ ఉంచే కేంద్రాల్లో పోలీసు, ఫైర్ అధికారుల సమన్వయంతో 2లో

తాడేపల్లి సభలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

2 లో

అధ్యయనం, ఆచరణ కలగలుపే సుందరయ్య

- వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య
- ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలతో నివాళి
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

నరసరావుపేట సభలో నివాళులర్పిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు

ముగిసిన కొలంపురి నాటక కళాపరిషత్ ఆహ్వాన నాటిక పోటీలు

ఉత్తమ ప్రదర్శనగా ఇంద్రప్రస్థం, ఉత్తమ నటీనటులుగా జ్యోతిరాజ్, రవీంద్రారెడ్డి

గోపరాజు వెంకట శివరామ సుబ్రహ్మణ్య శర్మ జీవిత సాఫల్య పురస్కారం ప్రదానం

వార్త మెయిన్‌లో

జీవిత సాఫల్య పురస్కారం అందుకుంటున్న నూతలపాటి సాంబయ్య

స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తొలి పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు

పుచ్చలపల్లి సుందరయ్య
39వ వర్ధంతి సందర్భంగా
స్మారకోపన్యాసం
20 మే 2024 సోమవారం సా॥ 6 గంటలకు
చుక్కపల్లి పిచ్చయ్య ఎ/సి ఆడిటోరియం, ఎం.బి.వి.కె. విజయవాడ.

అంశం
దేశ సమైక్యత - ఎదురవుతున్న సవాళ్లు

ఉపన్యాసకులు
శ్రీ బి.వి. రాఘవులు
సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఛైర్మన్

అధ్యక్షులు
శ్రీ పి.మధు
ఎం.బి.వి.కె ట్రస్ట్ ఛైర్మన్

జయప్రదం చేయాలని కోరుచున్నాము.

మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం
విజయవాడ

పల్నాడులో పోలీస్ సోదాలు

8లో

లోతుగా దుక్కులు దున్నుకుంటే అధిక దిగుబడి

- వేసవిలోనే దుక్కులు దున్నుకోవడం ప్రయోజనం
- తొలకరి జల్లులు తర్వాత గొర్రు తిప్పి సేద్యం చేయాలి
- లోతు దుక్కులు.. వానకాలానికి అనుకూలం

3లో

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానము
ది.20-5-2024 సోమవారం ఉదయం 10.00 గంటలకు

International
DELHI PUBLIC SCHOOL
(A Unit of Delhi Public International School Organisation)
NARASARAOPET
Corporate Office : Beside Town Church, Station Road, NARASARAOPET
Campus : Kesanupalli, NARASARAOPET, Palnadu District

భారతదేశ సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, న్యాయ కోవిదులు, తెలుగుతల్లి ముద్దుబిడ్డ
గౌ॥ శ్రీ నూతలపాటి వెంకట రమణ గారిచే
ప్రారంభోత్సవం జరుగును.

సమర్థవంతమైన యాజమాన్యం నేతృత్వంలో అత్యుత్తమ బోధనా పద్ధతులు, అధునాతన మౌలిక వసతులతో 2024 - 25 విద్యా సంవత్సరం నుండి మొదలయ్యే
ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్
ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యావేత్తలు, వ్యాపార ప్రముఖులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు, విద్యార్థులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయ ప్రార్థన.

డా॥ నాగోతు ప్రకాష్‌రావు M.D
సెక్రటరీ & కరస్పాండెంట్

స్కాలర్‌షిప్ టెస్ట్ & అవగాహన సదస్సు
ది.20-05-2024, సోమవారం ఉదయం గం.9.00 లకు

Admissions Open
Staff from all over India

Play Group to IX CBSE Curriculum
ఇంటర్నేషనల్
ఢిల్లీ పబ్లిక్ స్కూల్
(A Unit of Delhi Public International School Organisation)
నరసరావుపేట

CRIC Kingdom
CRICKET ACADEMY BY ROHIT SHARMA

AC Campus
Separate AC Hostel for Boys & Girls (3rd to IX Class)
AC Busses
5* Facilities

Contact : 9505741777, 9505742777, 9505126777, 9505136777

టపాసుల గోడౌన్ యజమానులకు నోటీసులు

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు టపాసుల గోడౌన్ యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు తాడేపల్లి సిఐ కల్యాణ్ రాజు తెలిపారు. ఎన్నికల కౌటింగ్ రోజున అధిక మొత్తంలో టపాసులు అమ్మకం చేయకూడదని, అందుకని ఈ నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. ఉండవల్లిలోని టపాసుల గోడౌన్ యజమానికి నోటీసును సిఐ అందజేశారు.

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - తుళ్లూరు

మృతురాలు సుకన్య

ఉరివేసుకుని వివాహిత మృతి చెందిన సంఘ టన ఆదివారం రాత్రి తుళ్లూరులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తుళ్లూరు దళితవాడకు చెందిన గొడవర్తి డేవిడ్ కుమార్తె సుకన్య (26)కు రాయపూడికి చెందిన నండూరి విజయ్ బాబుతో మూడేళ్ళ క్రితం ప్రేమ వివాహం జరిగింది. కొంతకాలంగా సుకన్య అత్త,మామ కట్నం కోసం వేధిస్తున్నారని,ఈ కారణంగానే సుకన్య తుళ్లూరులోని తండ్రి ఇంటికి వచ్చి ఆత్మహత్యకు పాల్పడిందని ఆమె చెల్లెలు ఆరోపించింది. మృత దేహాన్ని సిఐ అనూరాధ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని చెప్పారు.మృతురాలికి 7 నెలల పాప ఉంది.

కాలేయ, జీర్ణకోశ వ్యాధులకు ఆధునిక వైద్యం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ సిద్ధార్థరెడ్డి

కాలేయ జీర్ణకోశ వ్యాధులకు ప్రస్తుతం అత్యాధునిక వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చిందని, గ్యాస్ సమస్య నివారణ మన చేతుల్లోనే ఉందని గ్యాస్ట్రో ఎంట్రా లజిస్ట్ డాక్టర్ ఆళ్ళ సిద్ధార్థరెడ్డి అన్నారు. ఆది వారం అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో లివర్, జీర్ణకోశ వ్యాధులపై జరిగిన ఆరోగ్య సభకు అవ గాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ వయసుతో సం బంధం లేకుండా ఎక్కువ మంది ఎదుర్కొంటున్న గ్యాస్ట్రిక్ సమస్య ప్రమాదకర మైంది కాదని, కానీ నిర్లక్ష్యం చేస్తే మాత్రం ప్రాణాలు మీదకు వస్తుందన్నారు. జీర్ణకోశ సంబంధిత సమస్యలు, చికిత్స విధానాల గురించి వివరిస్తూ. మానవుని జీర్ణవ్యవస్థకు సంబంధించి ముఖ్యంగా అన్నవాహిక, పొట్ట, చిన్నప్రేగులు, పెద్ద ప్రేగులు జీర్ణప్రక్రియలో ప్రముఖ పాత్ర వహిస్తాయని, అన్నవాహికకు జిఈ ఆర్‌డి సమస్య, కార్సినోమా సమస్య ఉత్పన్నమవుతాయని, జిఈఆర్‌డి సమస్యతో బాధపడేవారు పులుపు కలిగిన పండ్లను, చాక్లెట్లను, టమాట, వెల్లుల్లి, ఉల్లి, వేయించిన వస్తువులు, కూల్‌డ్రింక్స్, ఫ్యాటీ ఫుడ్స్, ఆల్కహాల్ వంటి వాటిని దూరం పెట్టాలన్నారు. తిన్న వెంటనే పడుకోకూడ దని తెలిపారు. అన్న వాహికకు క్యాన్సర్ సంభవించే అవకాశాలు కూడా ఉన్నాయని అలాంటి సందర్భాలలో మింగటం కష్టంగా ఉండటం అను కోకుండా బరువు తగ్గటం లాంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థరెడ్డిని ఘనంగా సన్మానించారు.

అధికార వైసిపి చేతివాటం: ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

దిగిపోయే ముందు కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పెండింగ్ బిల్లుల చెల్లింపుల్లో అధికార వైసిపి చేతివాటానికి పాల్పడుతోందని కూటమి తరపున చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. స్థానిక పండరీపురంలోని తన నివాసంలో ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో పుల్లారావు మాట్లాడుతూ బినామీ కాంట్రాక్టర్లకు తొలిప్రాధాన్యం, కమీషన్లు ఇచ్చే సొంతకాంట్రాక్టర్లకు రెండో ప్రాధాన్యంగా రూ. వేల కోట్లు చెల్లిస్తోన్న జగన్‌రెడ్డి వారికే ఖజానా మొత్తం దోచి పెడుతున్నారని దుయ్యబట్టారు.

అధ్యయనం, ఆచరణ కలగలుపే సుందరయ్య

- వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య
- ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలతో నివాళి
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి సభలో మాట్లాడుతున్న పాశం రామారావు

సమస్యలపై అధ్యయనం చేయడంతో పాటు వాటికి ఆచరణ రూపం కలగలుపే దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సుందరయ్య అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. సుంద రయ్య 39వ వర్ధంతి సభ స్థానిక మేకా అమరారెడ్డి భవన్‌లో సిపిఎం నాయకులు వి.దుర్గారావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మానవాళికి సోషలిజం అందించడానికి సుందరయ్య పరితపించారని కొనియాడారు. ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం, కూడు, గూడు వంటివి సోషలిజంలోనే సాధ్యమన్నారు. పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ అటకెక్కిందని, నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా పెరిగిందని విమర్శించారు. దేశంలో నల్లధనాన్ని రూపుమాపుతామనే మాట ఆచరణరూపం దాల్చలేదన్నారు. జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు తెరిపించి ప్రతిఒక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలను జమ చేస్తామనే వాగ్దానాన్నీ అమలు చేయలేదని విమర్శించారు. వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రధాని మోడీ దేశానికి అవసరం లేదన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు, ప్రశ్నిస్తానని వచ్చిన పవన్‌కల్యాణ్ అందరూ మోడీ వద్ద మోకరిల్లారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, రాజధాని లేకుండా చేసిన, స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకం పెట్టిన బిజెపి ప్రభుత్వానికి ఎందుకు వీరు మద్దతిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశాన్ని రక్షించాలంటే ఎర్రజెండాకు ప్రజలు మద్దతివ్వాలన్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ 70 ఏళ్ల నిష్కళంక రాజకీయ జీవితం సుందరయ్య అన్నారు. ధనిక కుటుంబంలో పుట్టినా పేదల కోసం చివరి వరకూ పోరాడిన మహోన్నతుడు సుందరయ్య అని చెప్పారు. స్వాతంత్ర్యానంతరం తొలి పార్లమెంట్‌లో నెహ్రూ ప్రధానిగా, ప్రధాన ప్రతిపక్ష నేతగా సుందరయ్య పార్లమెంట్‌కే వన్నె తెచ్చారని, పార్లమెంట్‌కు సుందరయ్య సైకిల్‌పై వెళ్లి నిరాడంబరతకు మారుపేరుగా నిలిచారని అన్నారు. నేడు చట్టసభలను నిర్వహిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోందన్నారు. భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పాటవ్వడానికి సుందరయ్య ఆద్యుడని గుర్తు చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలన్నారు.

సిపిఎం రూరల్ కార్యదర్శి డి.వెంకటరెడ్డి మాట్లాడుతూ సాంఘిక దురాచారాలు, కుల కట్టుబాట్లకు వ్యతిరేకంగా సుందరయ్య తన ఇంటినుండే ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. సిపిఎం నాయకులు డి.శ్రీనివాసకుమారి, జి.సుబ్బారెడ్డి, వి.దుర్గారావు మాట్లాడుతూ బిజెపి విధానాలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వం గల భారతదేశంలో కుల, మత చిచ్చులు పెట్టి అధికారం నిలుపుకోడానికి బిజెపి కుట్రలు చేస్తోందని విమర్శించారు. తొలుత వేదికపై వక్తలను వేదికపై సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు ఆహ్వానించారు.

ఇదిలా ఉండగా సుందరయ్య వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం సమీపంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్.ముత్యాలరావు, జి.శ్రీనివాసరావు, డి.విజయ్, సిహెచ్.శ్రీరామ్, డి.కోదండరామయ్య, జి.అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్ కె.వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. నులకపేట సుంద రయ్య ప్రెస్‌కాలనీ, కెఎల్ రావు కాలని, సుందరయ్య నగర్, కొత్తూరులో సుంద రయ్య వర్ధంతి నిర్వహించారు. వి.దుర్గా రావు, బి.వెంకటేశ్వర్లు, ఎ.శౌరిభర్తులోం, బి.యేషయ్య, తులశమ్మ, బి.సామ్యేలు, కె.మేరి, కె.ఉష, ఎస్‌కె.బాషా, ఎన్.నాగేశ్వర రావు, కొండ బాబు, ఎం.వెంకటేశ్వరరావు, బి.రామా రావు, డి.శ్రీనివాసకుమారి, ఎం.శ్రీనివాస రెడ్డి, డివి భాస్కర్‌రెడ్డి, బి.సుబ్బారావు, డి.యోహాను పాల్గొన్నారు.

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటమే పుచ్చలపల్లికి ఘన నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి, ప్రధాని మోడీపై పోరాటం పుచ్చలపల్లి సుందరయ్యకు ఘన నివాళి అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రకాష్ నగర్‌లోగల ఎన్‌జిఓ హోంల సుందరయ్య వర్ధంతి సభ సిపిఎం సీనియర్ నాయకులు ఎవికె దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించినానంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ వర్గ రహిత సమాజం కోసం సుందరయ్య పోరాడారని, ఆ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ప్రజా పోరాటాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనస్సుల్లో సుందరయ్య చిరస్థాయిగా నిలిచారని చెప్పారు.

శ్రమను గౌరవించే సమాజం కోసం పాటుపడ్డారని, స్త్రీలను కించపర చడం, దళిత, బలహీనవర్గాలను పీడించే చర్యలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, ఎమెర్జెన్సీ సమయంలో ఆయన పాత్ర కీలకమన్నారు. విలువలు, త్యాగాలు, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం సుందరయ్యని కొనియాడారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రతి మనిషీ సుందరయ్యలా జీవించాలని, ఆయన ఆదర్శాలను పాటించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్, పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, నాయకులు డి.శివకుమారి, సయ్యద్ రబ్బాని, బి.సలీం, హుస్సేన్, మస్తాన్‌వలి, రాంబాబు, సుభాష్ చంద్రబోస్, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీసుల వైఫల్యం వల్లే ఘర్షణలు : మంత్రి అంబటి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ఎన్నికల అనంతరం గ్రామాల్లో హింస చెలరేగి తలలు పగులుతుంటే శాంతి భద్రతలు పరిరక్షంచాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. పల్నాడులో ఇంతటి హింస ఎప్పుడు జరగలేదన్నారు.ఎన్నికల అనంతరం గ్రామాల్లో శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన పోలీసులు తీవ్ర వైఫల్యం చెందటం అత్యంత విచారకరం అన్నారు హింసకు ప్రధాన కారకులు చంద్రబాబు , పురందేశ్వరి, పవన్ లే కారణం అన్నారు. పురందేశ్వరి ఫిర్యాదు మేరకే పల్నాడు జిల్లాలో అధికారులను మార్చారని తెలిపారు. ఎన్నికల అనంతరం ఈవిఎంలు పగలగొట్టు భౌతిక హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయన్నారు. అదేవిధంగా తొండపిలో క్షిణించిన శాంతి భద్రతాలను పునరుద్ధరించి ప్రశాంత వాతావరణం కల్పించి ప్రజా జీవనం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు

అచ్చంపేటలో విస్తారంగా వర్షం

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేట మండలంలో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలసేపు ఎడతెరిపి లేకుండా విస్తారంగా వర్షం కురిసింది దీంతో కాలనీలు జలమయమయ్యాయి గత రెండు రోజులుగా ఒక్క పూతతో అల్లాడుతున్న ప్రజలకు వర్షం ఉల్లాసాన్నిచ్చింది వర్షం కారణంగా అచ్చంపేట మెయిన్ రోడ్డులో వీరభద్ర కాలనీలో వర్షపు నీరు నిలిచిపోయింది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు. దీంతో, వర్షపు నీరు రోడ్డుపై నిలవడంతో వాహన దారులు, బాటసారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వేసవి తాపంతో అల్లాడుతున్న ప్రజలకు! రెండు మూడు రోజులుగా చిరు జల్లులు కురవడంతో రైతులు తమ పంట పొలాలను బాగు చేసుకుంటున్నారు. రుతుపవనాలు ముందుగా వస్తాయన్న సమాచారం, వాటికి తోడు అల్పపీడనాలు తోడవ డంతో పంట పొలాలను శుభ్రం చేసుకొని పంటలు వేసేం దుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. సమస్యాత్మక గ్రామాల్లోని ముఖ్య ప్రధాన కూడళ్లలో పోలీసుల పికెట్లతో కూడిన బందోబస్తును ఉంటుందని ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్, సెక్షన్ 30 అమలులో ఉంటుందన్నారు. నలుగురికి మించి ఎక్కువ మంది ఒకచోట గుమికూడి ఉండరాదని, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని చెప్పారు.

ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టింగ్‌లను ఎవ్వరూ ఫార్వార్డ్ చేయవద్దని కోరారు. అనుమతులు లేకుండా బాణాసంచా కాల్చుటం. ఇతర పార్టీ అభ్యర్థుల, కార్యకర్తల ఇంటి ముందు కవ్వించే విధంగా బాణాసంచా కాల్చి రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా చర్యలు తప్పవన్నారు. బైకులకు సైలెన్సర్లు తీసి, ఎక్కువ శబ్దం చేస్తూ నడిపించటం, ఎక్కువ శబ్దం వచ్చే వాహనాలకు నడిపే వారిపై కేసులు నమోదు చేసి, బైకులు స్వాధీనం చేసుకొని, కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గుంపులు, గుంపులుగా చేరి ప్రజా జీవనానికి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎవరైనా అనుమానంగా తిరిగినా, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

లోతుగా దుక్కులు దున్నుకుంటే అధిక దిగుబడి

- వేసవిలోనే దుక్కులు దున్నుకోవడం ఎంతో ప్రయోజనం
- తొలకరి జల్లులు తర్వాత గొర్రు తిప్పి సేద్యం చేయాలి
- లోతు దుక్కులు..వానకాలానికి అనుకూలం

ప్రజాశక్తి-మాచర్ల రూరల్

సాధారణంగా కొంత మంది రైతులు యాసంగి, వేసవి పంటలు కోసిన తర్వాత దుక్కిని దున్నకుండా ఉండటం వలన ఖరీఫ్ సీజన్‌లో వేసే పంటలకు తగిన మొత్తంలో పోషకాల లభ్యత అందదు. తద్వారా రైతులు ఆశించిన పంట దిగుబడి పొందలేరు. దీని నివారణకు గాను వేసవి లోనే దుక్కులు దున్నుకోవడం ఎంతో ప్రయోజనకరమని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

లోతుగా దుక్కులు మేలు

మరో రెండు నెలల్లో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండటంతో మాచర్ల చుట్టు పక్కల గ్రామాల్లో కొందరు రైతులు తమ పొలాల్లో దుక్కులు దున్నుకుంటున్నారు. ఈ సమయంలో దుక్కి చేయడం వలన నేల స్థూల సాంద్రత తగ్గడం జరుగుతుంది. నేలలో గాలి ప్రసరించే గుణం పెరుగు తుంది. లోపలి పొరల్లో ఉన్న పోష కాలు నేల ఉపరితాలనికి చేరి తర్వాత పం టకు లభ్యత పెరుగుతుంది. లోతుగా దున్నుకోవడం ద్వారా వాన నీరు భూమి లోకి ఇంకేందుకు అనుకూలంగా ఉండడంతో పాటు భూమి ఎక్కువ తేమను గ్రహించి నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగు తుంది. దీని ప్రభావం తరువాత పంట దిగుబడిపై చూపుతుంది. పంట కోత అనంతరం పంట అవశేషాలు సేంద్రియ కర్బనం అభి వృద్ధి చెంది భూసారం అభివృద్ధి చెందు తుంది. దీని ద్వారా నేలలో సూక్ష్మజీవుల సంఖ్య పెరిగి తరువాత పంటకు వేసే ఎరు వులు వినియోగ సామ ర్థ్యం పెరిగి పంట దిగుబడి పెరుగుతుంది. వేసవిలో లోతుగా దుక్కులు దున్ని తొలకరి జల్లులు కురిసిన తర్వాత గొర్రు తిప్పి సేద్యం చేస్తే వేర్లు బాగా విస్తరించడానికి అనుకూలంగా ఉంటుంది.

నేల అధికంగా నీటిని పీల్చు కుం టుంది. సేద్యానికి ఉపయోగించే గొర్రు, గుంటక, నాగలి వంటి పరికరాలు నేల లోపలికి 3 నుంచి 6 అంగుళాల వరకు చొచ్చుకుపోతాయి. ఈ పరికరాలు తరచూ ఉపయోగించడం వలన నేల లోపల సుమారు 3 నుంచి 5 అంగు ళాల లోతులో ఒక గట్టి పొర ఏర్పడు తుంది. దీంతో నేలకు నీటిని పీల్చుకునే శక్తి తగ్గు తుంది. కావున వేసవి దుక్కుల సమ యంలో నేలను లోతుగా దున్నినప్పుడు ఈ గట్టి పొర ఛేదించబడి నేలకు నీటిని పీల్చు కునే శక్తి అధికమవుతుంది. తుంగ, గరిక వంటి మొండిజాతి కలుపు మొక్కలు పొలంలో అధికంగా పెరిగి పంటలను నాశనం చేస్తుంటాయి. కాని వేసవి దుక్కులు లోతుగా తీయడంతో పొలంలోని చీడలు నాశనమయ్యే అవకాశమున్నందున రైతులు అధికారుల సూచనల మేరకు జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయాధికారులు కోరు తున్నారు. పంటల కోతల తర్వాత నేలపై మిగిలే పంట మొదళ్లు, పొలంలో మిగిలిన కలుపు మొక్కలు, పంటల నుంచి రాలి పడిన ఆకుల వంటి వివిధ సేంద్రియ పదార్థాలన్నీ లోతు దుక్కి దున్నినప్పుడు నేలలో కలిసి కుళ్లిపోయి ఎరువుగా మారు తాయి. దీంతో నేలలో సేంద్రియ పదార్థాలు, పోషక విలువలు పెరగడానికి అవకాశం ఉంటుంది. లోతు దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటే వానకాలానికి ఎంతో అను కూలంగా ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

పశువుల మందలు పొలానికి ఎంతో బలం

ఆ సమయంలో పొలాల్లో ఎలాంటి పంటలు ఉండవు. కనుక రైతులు వేసవిలో తమ పొలాల్లో పశువులు, గొర్రెల మందలు పెట్టుకుంటే మంచిది. పశువులు, గొర్రెలను పొలంలో మందలు కట్టడం రైతులకు పాత విషయమే. ఆ పని వేసవిలో చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పొలంలో మందలను కట్టిన సమయంలో మల, మూత్రాలు విసర్జిస్తాయి. దీంతో చేనుకు అవసరమైనంత ఎరువు లభించి పొలానికి అదనపు బలం చేకూరుతుంది.

అధిక దిగుబడులకు అవకాశం

దుక్కులను లోతుగా దున్నటం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. వ్యవ సాయాధికారులు సూచనలు మేరకు పం టలు తగిన సమయంలో వేసి, తగిన సస్య రక్షణ చర్యలు తీసుకుంటే అధిక దిగుబడి సాధించవచ్చని అధికారులు చెపుతున్నారు.

యువకుడికి, మహిళకు గాయాలు

సైదులుకు వాహనంలో తరలిస్తున్న బ్రహ్మానాయుడు

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల పట్ట ణం లోని ఆర్టీవో కార్యా లయం వద్ద ఆది వారం ఉద యం జరి గిన రోడ్డు ప్రమాదంలో తాటిముంజలు అమ్ము కునే యువకుడికి, మరో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. మాచర్ల మండలం పశువేముల గ్రామం నుండి శీలం సైదులు తాటి ముంజలు అమ్ముకునేందుకు మరో మహిళతో కలిసి ద్విచక్ర వాహనంపై మాచర్ల వస్తుం డగా, ఆర్టీవో కార్యాలయం వద్ద ఎదురుగా ఉన్న కారును ఢీ కొని రోడ్డుపై పడిపోయారు. దాంతో సైదులకు తీవ్రగాయం కాగా, మహిళకు స్వల్పగాయమైంది. రోడ్డు పై పడి వున్న వారిని ఆసుపత్రికి తరలించేందుకు అక్కడికి చేరిన వారు 108కు ఫోన్ చేయగా, అర్ధగంట వరకు రాకపోవటంతో అటుగా వచ్చే ఆటోలను, వాహనాలను ఆసుపత్రికి తరలిం చేందుకు స్థానికులు అభ్యర్థించినా స్పందించ లేదు. ఇదే సమయంలో ఆవైపుగా కారులో వస్తున్న టిడిపి నాయ కుడు పశువులేటి బ్రహ్మానాయుడు స్పందించి, క్షత గాత్రులను వాహనంలో ఎక్కించుకొని ప్రభుత్వ ఆసు పత్రికి తరలించాడు. సైదుకు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నర్సరావుపేటకు తరలించారు. పట్టణ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అల్లర్లకు పాల్పడ్డ వారి కోసం వెతుకుతున్నాం

అడిషనల్ ఎస్పీ రమణమూర్తి

ప్రజాశక్తి - రెంటచింతల

చట్టం ఎవరికి చుట్టం కాదని తప్పు చేసిన వారు ఎంతటి వారికైనా శిక్ష తప్పదని, చట్టం దృష్టిలో ప్రజలంతా సమానమేనని అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) జీవీ రమణమూర్తి స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం స్టేషన్ ఆవ రణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా

వేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్ర తలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను ఊరుకునేది లేదని తీవ్రస్థాయిలో హెచ్చ రించారు .రెంటాల,తుమ్మరకోట, పాల్వాయి గేటు, జెట్టిపాలెం, గోలి తదితర గ్రామాల్లో పోలింగ్ రోజు జరిగిన అల్లర్లకు సంబంధించి ఇప్పటివరకు 34 మందిని అరెస్టు చేశా మని మరో 36 మంది కోసం వెతుకు తున్నామని, వారిపై వివిధ సెక్షన్ల కింద కేసునులు నమోదు చేశామన్నారు. పోలింగ్ రోజున జరిగిన సం ఘటనలు సీసీ కెమెరాలు నిక్షిప్తమయ్యాయని, రెంటాలలో కార్డన్ సెర్చ్ నిర్వహిం చగా ముళ్ళ పొదల్లో కర్రలు లభ్యమైనట్లు చెప్పారు. సరైన పత్రాలు లేని ఐదు వాహనాలు, మోటార్ సైకిల్, ఒక ఆటోను సీజ్ చేశామన్నారు కార్డన్ సెర్చ్ ప్రతిరోజు ఉంటుందని, గ్రామీణలో ధైర్యం కల్పించడానికి కవాతు నిర్వహిస్తున్నా మన్నారు. రెండు లేదా మూడు కేసుల్లో నింది తులుగా ఉంటే రౌడీ షీట్ ఓపెన్ చేయనున్నట్లు ప్రకటించారు. పది గ్రామాల్లో చెక్ పోస్టులు కొన సాగుతూనే ఉన్నాయన్నారు. సమావేశంలో గురజాల డిఎస్పి పి.వెంకటేశ్వరరావు ఎస్ఐ ఎం. ఆంజ నేయులు పాల్గొన్నారు.

ఈసి నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రశాంత వాతావరణంలో ఓట్లు లెక్కిం పు జరగాలని తెనాలి ఒకటవ పట్టణ సిఐ దశరథ రామారావు తెలిపారు. ఓట్లు లెక్కింపు కార్యక్రమంలో ఎటువంటి అవాంఛ నీయ సం ఘటనలు తలెత్తకుండా ఆది వారం పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. చినరావూరులో నిఘా ఏర్పరిచినట్లు తెలి పారు. ఈసి నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. తెనాలి డిఎస్పి ఎం రమేష్ పర్యవేక్షణలో వన్ టౌన్ ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

ప్రజాశక్తి - పొన్నూరు

రానున్న ఎన్నికల ఫలితాల దృష్ట్యా పొన్నూరు పట్టణంలో శాంతి భద్రతలకు ప్రజలు ప్రజలు సహకరించాలని పొన్నూరు అర్బన్ పిఐ పి.భాస్కర్ కోరారు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్ని పెట్రోల్ బంకుల యజమానులు పెట్రోల్ విడిగా క్యాన్లలో గాని, బాటిళ్లలో విక్రయించడానికి అనుమతి లేదని చెప్పారు. టపాసుల దుకా ణాల యజమానులు ఎవరికైనా అధిక మొత్తంలో విక్రయిస్తే ఆ సమాచారం ఇవ్వా లని నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు.

చట్టపరమైన చర్యలు తప్పవు

ప్రజాశక్తి-చేబ్రోలు

ఎన్నికల ఫలితాల రోజున శాంతి భద్ర తలపై వేజెండ్లలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు పలు సూచనలు చేసినట్లు ఎస్ఐ పి.మహేష్‌కుమార్ తెలిపారు. ఫలితాలు వెలు వడే వరకు ఎటువంటి గొడవలు జరగ కుండా జాగ్రత్త వహించాలని ప్రజలకు సూచించారు. పెట్రోల్/ డీజిల్ బంకు నిర్వా హకులకు అమ్మకాల విషయంలో నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S No:290/2023

క్రోసూరు రాజ్యలక్ష్మీ

.. ప్లయిన్‌టిఫ్

ఎదరి

గుర్రపుశాల గోపినాథ్

... డిఫెండెంట్

టూ

గుర్రపుశాల గోపినాథ్, తండ్రి రామకృష్ణ,
డి.నెం.3-93, సీతాలమ్మగుడి వద్ద,
పమిడిమర్రు గ్రామం, వయా గురవాయపాలెం పోస్ట్,
నరసరావుపేట మండలం, పల్నాడు జిల్లా.

..డిఫెండెంట్

పై నెంబరు సూట్ క్రోసూరు రాజ్యలక్ష్మీ గారికి మీరు వ్రాసిన ప్రామిసరీ నోటు తాలుకూ బాకి వసూలు నిమ్మిత్తం దావా దాఖలు చేయగా దావా నోటు తాలుకూ బకాయి కొరకై డిక్రీ ఇప్పించమని ఇందలి ప్లెయింటిఫ్ దావా దాఖలు చేసినారు అనేక పర్యాయములు సూట్ లో మీకు సమన్లు పంపినను మీరు తీసుకొనుట లేదు. సదరు సూట్ లో మీరు సమన్లు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. మరియు మీరు దావా లో సమన్లు, తీసుకొనందున పేపరు ప్రకటన ద్వారా సమన్లు పంపించమని కోర్టువారు ఆర్డరు వేసినారు. కావున **ది.08-07-2024వ తేదీన ఉదయం 10.30 ని॥ లకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు సదరు సూట్లో తెలుపుకోగలరు, లేనిచో మీ పరోక్షమున తీర్మానించగలరని ఇందు మూలముగా మీకు తెలియపరచడమైనది.

వాయిదా : 08-07-2024

చిలకలూరి పేట
20-05-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ప్రచురించటమైనది)

**మేళం శ్రీకృష్ణ,
తోట నాగాంజలి,
దాసం మహేష్
వాది తరుపున న్యాయవాదులు**

చిలకలూరిపేట. సెల్ నెం.98492 54468.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A.No.110/2024 IN E.P.No.56/2021 IN O. S. No.84/2018

1) భైరా రామకోటమ్మ
2) భైరా సూజాత
3) భైరా లక్ష్మీ
4) భైరా హరిశంకర్
5) భైరా వెంకట సురేంద్రబాబు
6) భైరా ధను సాయి మణిదీపిక

.. పిటీషనర్స్ / క్లైమెంట్స్

ఎదరి

1) గడ్డం కోటిరెడ్డి

.. రెస్పాండెంట్-1 / డి.హెచ్.ఆర్

2) గడ్డం మానుకొండ వీరారెడ్డి

.. రెస్పాండెంట్-2 / జె.డి.ఆర్

టూ

మానుకొండ వీరారెడ్డి, తండ్రి కోటి రెడ్డి,
మానుకొండవారిపాలెం గ్రామం,
చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా.

.. రెస్పాండెంట్-2 / జె.డి.ఆర్

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్స్ / క్లైమెంట్స్ వారి తరుపున స్టే పిటీషన్ దాఖలు చేసియున్నారు. మరియు E.A.No.110/2024 IN E.P.No.56/2021 IN O.S.No. 84/2018 మీకు శ్రీకోర్ట్ వారి ద్వారా నోటీసులు పంపగా మీరు సదరు నోటీసులు తీసుకోనకుండా కావలెనని ఆలస్యం చేయు చున్నారు. శ్రీయుత చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారు పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు పంపమని ఉత్తర్వులు ఇచ్చినందున ఈ కేసులో సదరు స్టే పిటీషన్‌లో మీరు నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు మరియు మీరు స్టే పిటీషన్ నోటీసులు తీసుకొనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టువారు ఆర్డరు వేసినారు. కావున **ది.20-06-2024వ తేదీన ఉదయం 10.30ని॥ లకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు సదరు స్టే పిటీషన్ లో అభ్యంతరములు ఉన్న ఎడల తెలుపుకోగలరు, లేనిచో మీ పరోక్షమున తీర్మానించగలరని యిందు మూలముగా మీకు తెలియపరచడమైనది.

వాయిదా : 20-06-2024

చిలకలూరి పేట, 20-05-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ప్రచురించటమైనది)

**మేళం శ్రీకృష్ణ,
తోట నాగాంజలి,
దాసం మహేష్
పిటీషనర్స్ / క్లైమెంట్స్ న్యాయవాదులు**

చిలకలూరిపేట. సెల్ నెం.98492 54468.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.A.No.109/2024 IN E.P.No.56/2021 IN O. S.No. 84/2018

1) భైరా రామకోటమ్మ
2) భైరా సూజాత
3) భైరా లక్ష్మీ
4) భైరా హరిశంకర్
5) భైరా వెంకట సురేంద్రబాబు
6) భైరా ధను సాయి మణిదీపిక

.. పిటీషనర్స్ / క్లైమెంట్స్

ఎదరి

1) గడ్డం కోటిరెడ్డి

.. రెస్పాండెంట్-1 / డి. హెచ్.ఆర్

2) గడ్డం మానుకొండ వీరారెడ్డి

.. రెస్పాండెంట్-2 / జె.డి.ఆర్

టూ

మానుకొండ వీరారెడ్డి, తండ్రి కోటి రెడ్డి,
మానుకొండవారిపాలెం గ్రామం,
చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా.

.. రెస్పాండెంట్-2 / జె.డి.ఆర్

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్స్ / క్లైమెంట్స్ వారి తరుపున క్లైమ్ పిటీషన్ దాఖలు చేసియున్నారు మీకు శ్రీకోర్ట్ వారి ద్వారా నోటీసులు పంపగా మీరు సదరు నోటీసులు తీసుకోనకుండా కావలెనని ఆలస్యం చేయుచున్నారు. శ్రీయుత చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారు పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసులు పంపమని ఉత్తర్వులు ఇచ్చినందున ఈ కేసులో మీరు క్లైమ్ పిటీషన్‌లో పీటీషను తీసుకొనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు పంపించమని శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున **ది.20-06-2024 వ తేదీన ఉదయం 10.30ని॥ లకు** పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు సదరు క్లైమ్ పిటీషన్‌లో తెలుపుకోగలరు, లేనిచో మీ పరోక్షమున తీర్మానించగలరని యిందుమూలముగా మీకు తెలియపరచడమైనది.

వాయిదా : 20-06-2024

చిలకలూరిపేట
20-05-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ప్రచురించటమైనది)

**మేళం శ్రీకృష్ణ,
తోట నాగాంజలి,
దాసం మహేష్
పిటీషనర్స్ / క్లైమెంట్స్ న్యాయవాదులు**

చిలకలూరిపేట. సెల్ నెం.98492 54468.

సంపన్నుడిగా పుట్టి.. సామాన్యుల కోసం పోరాడి..

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

సంపన్నుల కుటుంబంలో పుట్టినా కడవరకూ పేదల కోసం పోరాడిన కమ్యూనిస్టు యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అని వక్తలు కొనియాడారు. సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఎర్రజెండాలను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సుందరయ్య స్ఫూర్తితో పోరాడి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

శావల్యాపురం

చిలకలూరిపేట

పిడుగురాళ్ల


సత్తెనపల్లి

సత్తెనపల్లి మండలం ఫణిదం

ప్రజాశక్తి - సత్తెనపల్లి

స్థానిక పుతుంబాక భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ కె.శివదుర్గారావు అధ్యక్షత నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య మాట్లాడారు. మతోన్మాదం దేశానికి చాలా ప్రమాదకరమని అప్పుడే సుందరయ్య చెప్పారని, బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద, నియంతృత్వ విధానాలను సుందరయ్య స్ఫూర్తితో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు చేయాలని, తెలుగువారంతా ఒక రాష్ట్రంగా ఉండాలని 'విశాలాంధ్రలో ప్రజారాజ్యం'అని పుస్తకం రాశారని తెలిపారు. ఆంధ్రరాష్ట్రంలోని నీటి సరఫరాపై 'ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటి పథకం' పుస్తకం రాశారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని భూమిలేని పేదలకు భూ పంపిణీ చేశారని అన్నారు. సుందరయ్య చూపిన బాటలో మనమంతా పయనించడమే ఆయనకు అర్పించే నివాళి అన్నారు. ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు, కార్మిక, కర్షకుల కోసం సుందరయ్య అనేక ఉద్యమాలను నడిపారని అన్నారు. ఆయన స్ఫూర్తికి భిన్నంగా నేటి పాలకులు ప్రజాస్వామ్య విలువలను నిర్వీర్యం చేసి డబ్బు రాజకీయాలను తెచ్చారని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై దాడి చేస్తున్నారని, ఈ వినాశకర విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నాయకులు పి.సూర్యప్రకాశరావు, జి.ఉమశ్రీ, జి.రజిని, ఐ.అరుణ, జె.రాజకుమార్, పి.ప్రభాకర్, జి.సుసులోవ్, ఎం.హరిపోతురాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నిరాడంబర జీవితాన్ని గడిపిన సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్‌షా అన్నారు. మండలంలోని ఫణిదంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురం మండల కేంద్రంలో నిర్వహించిన వర్ధంతి సభలో చిత్రపటానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కె.వి.ఆర్ మోహన్ చందు, బి.వెంకటరాయుడు, జి.వెంకటేశ్వర్లు, డి.చిన్న వెంకయ్య, ఎస్.గోవిందు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లిలో టి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభ నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఎం.రామకృష్ణ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఎర్రజెండాను సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. జిల్లా నాయకులు కె.హనుమంతరెడ్డి మాట్లాడారు. నవీన్ కుమార్, నాగేంద్ర మాస్టర్, వెంకటప్పయ్య, షేక్ మదార్‌వలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక ప్రజాశక్తి నగర్ కన్నెగంటి హనుమంతు భవనంలో టంటం సుబ్బయ్య అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సుబ్బయ్య పూలమాలేసి నివాళులర్పించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి పేదల కోసం సుందరయ్య పోరాడారని, జైలు శిక్ష, అజ్ఞాతవాసాన్నీ గడిపారని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారని, ధరలు పెరిగిన సందర్భంలో నిత్యావసర సరుకులు పేదలకు తక్కువ ధరలకు అందించారని చెప్పారు. తన కుటుంబం, తన గ్రామం నుండే పోరాటాన్ని ప్రారంభించారని, వ్యవసాయ కార్మికులను కూడగట్టి వారి సమస్యలపై పోరాడారని తెలిపారు. సుందరయ్య ఆశయ సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు టి.శ్రీనివాసరావు, బి.నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, డి.భూలక్ష్మి, జి.రమణ, డి.వెంకటేశ్వర్లు, హుస్సేన, ఎన్.వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, జి.కోటేశ్వరరావు, మస్తాన్, సోమ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సుందరయ్య తిరిగిన గడ్డ చిలకలూరిపేట అని సిపిఎం నాయకులు ఎస్.లూథర్ అన్నారు. స్థానిక తూర్పు మాలపల్లెలో వర్ధంతి సభతోపాటు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లూథర్ మాట్లాడుతూ 1950-55 కాలంలో పలు పొగాకు కంపెనీల్లో పని చేస్తున్న మహిళా కార్మికులు పోరాడారని, ఈ పోరాటాన్ని ఆరుగురు మహిళలు ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ పోరాటం సందర్భంగా సాధించుకున్న హక్కులను వివరించి అది ఈ ప్రాంతానికే వన్నె తెచ్చిందని చెప్పారు. పేదల కోసం ఉద్యమిస్తూ 17 మంది ప్రాణాలు కోల్పోయారని వారికి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు కె.రోశయ్య, టి.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సుందరయ్యను ఆదర్శంగా తీసుకుని ప్రజా సమస్యలపై పోరాడాలన్నారు. స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్ సమీపంలో జెండాను సిపిఎం నాయకులు ఎస్.బాబు, పాటిమీద ప్రాంతంలో జెండాను పి.సామ్రాజ్యమ్మ ఎర్రజెండాలను ఆవిష్కరించారు. సుందరయ్య చిత్రపటాలకు పి.ఈశ్వరమ్మ, పి.రాములు, జి.సుబ్బయ్యల పూలమాలలేశారు. మానుకొండ వారిపాలెంలో గోవిందరెడ్డి స్తూపం వద్ద టి.ప్రతాపరెడ్డి జెండాను ఆవిష్కరించగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఎస్.లూథర్, ఎం.విల్సన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని 88 త్యాళ్లూరు మృత వీరుల స్మారక స్థూపం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సుందరయ్య స్ఫూర్తితో తిప్పికొట్టేందుకు ఐక్యంగా పోరాడాలన్నారు. సీనియర్ నాయకులు ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ దున్నేవాడి చేతిలో భూమి ఉండాలని సుందరయ్య పోరాడారని, సత్తెనపల్లి తాలూకా పరిధిలో ఆ ఉద్యమాన్ని కొనసాగిస్తున్న నేపథ్యంలోనే 17 మంది ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆవరి అమరత్వానికి చిహ్నంగా 88 త్యాళ్లూరులో స్తూపం నిర్మించగా సుందరయ్య 1950లో ప్రారంభించారని తెలిపారు. రైతు ఉద్యమానికి అండగా నిలిచిన కమ్యూనిస్టు నాయకులు డి.గురవరాజు విగ్రహానికి సీనియర్ నాయకులు ఎ.బాలయ్య పూలమాల వేశారు. సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, నాయకులు వి.వెంకటేశ్వర్లు, వి.వెంకటప్పారావు, బిక్షాలు, జి.చిన్నప్ప, జి.మహేష్, ముస్తఫా, పి.రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని చేజర్లలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు మాట్లాడారు. ఇ.అప్పిరెడ్డి, సిహెచ్.కోటేశ్వరరావు, బాలమ్మ, కుమారి, దుర్గాబాయి, రామాంజి నాయక్, జి.కొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

స్థానిక సిపిఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలేసి నివాళులు అర్పించారు. సుందరయ్య ఆశయాలను ముందుకు వెళ్లేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింతగా ఉద్యమించాలన్నారు. వి.వెంకట్రావు, బి.మహేష్, వై.సురేష్, కె.వెంకటరత్నం, ఎం.శోభన్ కుమార్, బి.శ్రీను, బి.శీను పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల సిపిఎం కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు పూలమాలలు వేసే నివాళులర్పించారు. నాయకులు కె.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి మాట్లాడారు. జి.జాలయ్య, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరరావు, ఐ.వెంకటరెడ్డి, ఐ.సత్యనారాయణరెడ్డి, టి.బ్రహ్మయ్య పాల్గొన్నారు.


ముప్పాళ్ల

క్రోసూరు మండలం 88 త్యాళ్లూరు

మాచర్ల

నకరికల్లు

సుందరయ్య స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణకు పోరాటం

గుంటూరు సిపిఎం కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న నాయకులు

మంగళగిరిలో

గుండిమెడలో

తాడేపల్లి రూరల్‌లో

చేబ్రోలులో

దుగ్గిరాలలో

కొల్లిపరలో

మేడికొండూరులో

కాజలో

నిడమర్రులో

పిఎస్‌కు వాడవాడలా ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో రాజ్యాంగం, లౌకిక వాదాన్ని పరిరక్షణకు పోరాడాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. ఆదివారం సిపియం జిల్లా కార్యాలయంలో సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపియం సీనియర్ నాయకులు యం.డి.అక్బర్, పౌరహక్కుల సంఘం నేత యన్.వి.నరసింహరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాశం రామారావు మాట్లాడుతూ సుందరయ్య తన చిన్నతనంలోనే వివక్షకు వ్యతిరేకంగా నిలిచారని, తన స్వగ్రామం అలగానిపాడులో పాలేర్లను ఐక్యం చేసి జీతాల పెంపుకోసం ఉద్యమించారని అన్నారు. సిపియం కేంద్ర కమిటి కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారని, గుంటూరు జిల్లా కాజలో, కొల్లూరు మండలం అనంతవరంలోనూ సమగ్ర సర్వే నిర్వహించారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సాగునీటి సమస్యలపై సమగ్రమైన అధ్యయనం చేసి పుస్తకం రాశారని తెలిపారు. దేశంలో ప్రస్తుతం మతోన్మాదులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు, రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు వామపక్షవాదులంతా ఐక్యంగా కృషి చేయటమే సుందరయ్యకు అర్పించే నివాళి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, జిల్లా కమిటి సభ్యులు బైరగాని శ్రీనివాసరావు, యుటిఎఫ్ నాయకులు హనుమంతరావు, కళాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఫిరంగిపురం : పొనుగుపాడులో నిర్వహించిన పిఎస్ సంస్మరణ సభలో సిపిఎం ఫిరంగిపురం మండల కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, రైతు సంఘం నాయకులు జి.బాలకృష్ణ ప్రసంగించారు. ఫిరంగిపురంలో డాక్టర్ వెంకటేశ్వరరావు, వెంగళరెడ్డి, అంకమరావు తదితరులు పిఎస్ చిత్ర పటానికి నివాళులర్పించారు.

ప్రజాశక్తి మంగళగిరి: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా మంగళగిరి పట్టణంలోని ఆంజనేయ కాలనీ, వివర్స్ కాలనీ, బాలాజీ నగర్, గాజుల వారి వీధి, నాలుగో వార్డు, కుప్పురావు కాలనీ, సుందరయ్య నగర్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ తదితర ప్రాంతాలలో సిపిఎం పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు పి బాలకృష్ణ, జె శివ భావన్నారాయణ, గోలు దుర్గాప్రసాద్, డి రామారావు, కె శ్రీనివాసరావు, ఈగ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : పెదకాకాని సిపిఎం కార్యాలయంలో పిఎస్ చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ పూలమాల వేసి నివాళులర్పించి ప్రసంగించారు. కార్యక్రమంలో కే సత్యనారాయణ యు శివయ్య జి రాజా రమేష్ బి బాబురావు బి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ: తాడికొండ బస్టాండ్ సెంటర్‌లో పిఎస్ సంస్మరణ సభలో జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ ప్రసంగించారు. ముందుగా పిఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, కె పూర్ణచంద్రరావు, బాణావత్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొల్లిపర: మండలంలోని దావులూరులో పిఎస్ సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, నాయకులు జిలుగు ముక్కంటి బాబురావు, బేతాళ శేఖర్ సునీల్ పిఎస్ చిత్రపటానికి నివాలులర్పించారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : పుచ్చలపల్లి సుందరయ్య రచించిన "తెలంగాణ సాయుధ ప్రజా పోరాటం గుణపాఠాలు" చైనా భాషలో అనువదించి ఆప్రభుత్వం లక్ష కాపీలను కార్యకర్తలకు అందించడం ముదావహమని సిపిఎం తెనాలి కమిటి కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ అన్నారు. తెనాలి ఏరియా కమిటి ఆధ్వర్యంలో చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎన్ భావన్నారాయణ, షేక్ హుస్సేన్ వలి, పి జోనేష్ తదితరులు పాల్గొన్నారు. తెనాలి మండలం కంచర్లపాలెంలో పిఎస్ వర్ధంతి సభలో సిపిఎం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, చుక్కపలి ప్రభాకర రావు, రాజ్యలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : తాడేపల్లి మండలంలో

ఆత్మకూరు సభలో మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

చినకాకానిలో

పెదకాకానిలో

పెదనందిపాడులో

పొనుగుపాడులో


తాడికొండలో

తెనాలిలో


ఉండవల్లిలో

ఆత్మకూరులో

గుండిమెడ, కుంచనపల్లి నటరాజ కళామందిరం వద్ద, కొలనుకొండ జాతీయ రహదారి వద్ద, మెల్లంపూడిలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలు నిర్వహించారు. నాయకులు పిఎస్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభల్లో సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి డి వెంకటరెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరావు ప్రసంగించారు. గుండిమెడ కార్యక్రమంలో నాయకులు కంచర్ల సాంబశివరావు, బత్తుల సంసోను, చిన్న మరియదాసు, మోజెస్, కుంచనపల్లిలో నాయకులు ఎన్ కిషోర్‌బాబు, బడుగు వెంకటేశ్వరరావు కాజ వెంకటేశ్వర రావు, కొలనుకొండ జాతీయ రహదారి వద్ద కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి వెంకటరెడ్డి, కె శివన్నారాయణ, మెల్లంపూడిలో నాయకులు కంచర్ల జేమ్స్, కంచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు తేళ్లనారాయన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో మండల కార్యదర్శి డి రమేష్‌బాబు ప్రసంగించారు. పిఎస్ చిత్ర పటానికి నాయకులు జంపని రామారావు, చుక్కా యానాదులు పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో పిఎన్ఎం నాయకులు డి శ్రీనివాసరావు సుందరయ్య పాటలను వినిపించారు.

ప్రజాశక్తి-మేడికొండూరు: పేరేచర్ల జంక్షన్‌లో నిర్వహించిన పిఎస్ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బైరగాని శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా సిపిఎం జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్ఎం భాష, నికో ఆయిల్ కంపెనీ ముఠామేస్త్రి పి జాన్ పీం యూనియన్ అధ్యక్షుడు పి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి : ఉండవల్లిలో నాయకులు సిహెచ్ సుందరరావు అధ్యక్షతన నిర్వహించిన సుందరయ్య వర్ధంతి సభలో రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఇ.రామారావు, ఎస్.ఇమ్మానియేలురాజు, కె.ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- దుగ్గిరాల: దుగ్గిరాల మండలం దుగ్గిరాల,తుమ్మపూడి, చిలువూరు, మంచికలపూడి గ్రామాల్లో పుచ్చలపల్లి సుందర్య వర్ధంతి సభలు నిర్వహించారు. దుగ్గిరాలలో మండల కార్యదర్శి జెట్టి బాలరాజు ప్రసంగించారు. కార్యక్రమాల్లో యన్. యోగేశ్వరరావు జి. శ్రీనివాసరావు సిహెచ్. పోతురాజు సిహెచ్ శ్రీనివాసరావు జి.నటరాజు జి యోహాను బి చిరంజీవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి చేబ్రోలు : చేబ్రోలు యుటిఎఫ్ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య, పోటిశెట్టి కోటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా నాయకులు నివాళులర్పించారు. సిపిఎం నాయకులు పల్లా ఆదిశేషు అధ్యక్షతన సభలు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ ప్రసంగించారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు హనుమంతరావు, ఆదిశేషు, చౌడయ్య రాజు మస్తాన్ వలి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి రూరల్ : కాజా గ్రామంలో పాల కేంద్రం వద్ద గల సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె హరి కిషోర్ మాట్లాడుతూ జీవితాంతం పేదల కోసం సర్వస్వం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు. బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులు చేసిన వివిధ ప్రదర్శనలకు ఉగాది సందర్భంగా బహుమతులను గెలుచుకోగా వారిని ఈ సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు బి. కోటేశ్వరి, నాయకులుఈదా ప్రతాపరెడ్డి, ఎస్.విజయ లక్ష్మి, నిర్మల, తమ్మా ప్రసాదరెడ్డి, అప్పికట్ల ప్రకాశరావు, సుమ పాల్గొన్నారు. నిడమర్రు రావిచెట్టు సెంటర్‌లో పుచ్చలపల్లి సుందరయ్య, సిపిఎం నాయకులు నూతక్కి సుందరరావు మాస్టర్‌ల వర్ధంతి సభను నిర్వహించారు. సిపిఎం జెండాను కట్టెపోగు ప్రకాశరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు గైరుబోయిన నాగేశ్వరరావు, ఎం.బాగ్యారాజు, కె ప్రకాష్ రావు, బల్లెబ్బాయి, ఏ.మరియ దాసు తదితరులు పాల్గొన్నారు. చినకాకానిలో పుచ్చలపల్లి సుందరయ్య చిత్ర పటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు పూలమాల వేసి నివాళులర్పించి, ప్రసంగించారు. కార్యక్రమంలో జి బాబు వరప్రసాద్, వి పూర్ణయ్య, కాజ శంకర్రావు, తాడిశెట్టి వెంకటేశ్వరరావు, గుర్రం శ్రీనివాసరావు, టి. బ్రహ్మయ్య పాల్గొన్నారు.ఆత్మకూరులో నిమ్మగడ్డ రామ్మోహనరావు నగర్‌లోని విజ్ఞాన కేంద్రంలో ట్టేల జనార్ధన రావు అధ్యక్షతన జరిగిన పిఎస్ సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దడాల సుబ్బారావు సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య జీవితం గురించి నేడు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయాలంటే డబ్బు సంపాదన కాదని తనకు వాటాగా వచ్చిన ఆస్తి మొత్తాన్ని పార్టీకి పేదలకు పంచిన ఆదర్శ నాయకుడు అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు యు దుర్గారాలు, జి అజయ్‌కుమార్, కె సుజాత, ఎం సంధ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ సెంటర్లోని సుందరయ్య విగ్రహానికి సిపిఎం నాయకులు ముసలి పకీరయ్య, వి సాంబ శివరావు, కె ఆంజనేయులు తదితరులు నివాళులర్పించారు.

తాడేపల్లి రూరల్

మంగళగిరిలో

పలు చోట్ల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పట్టణంలోని 23 వార్డు బీబీనగర్ లో పోలీసులు ఆదివారం కార్టన్ సెర్చ్ చేశారు. కాలనీలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ముప్పాళ్ళ మండలం మాదల తొండపి గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా పోలీసులు సోదాలు నిర్వహించారు. మాదాల లో పెట్రోల్ బాంబులు స్వాదీనం చేసుకున్న నేపథ్యంలో పట్టణంలో బీబీ నగర్ లో పట్టణ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. ఎలాంటి మారణాయుధాలు తదొరకలేదని పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో పట్టణ ఎస్ఐ లు సత్యనారాయణ , సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

హుస్సేనగరంలో ..

ప్రజాశక్తి-పెదకూరపాడు

మండలంలోని హుస్సే నగరంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ నెల 12వ తేదీన ఆ గ్రామంలో గొడవలు జరిగాయి. ఈ క్రమంలో సెర్చ్ నిర్వహించినట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు.

గడ్డివాములో సోదాలు చేస్తున్న పోలీసులు

అల్లర్లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు

కొచ్చర్లలో పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి-ఈపూరు

సార్వత్రిక ఎన్నికల అనంతరం గ్రామాలలో గొడవలను కట్టడి చేసేందుకు పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మండలంలోని కొచ్చర్లలో ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని జల్లెడ పట్టి గ్రామంలో మారణాయుధాలు, నాటు బాంబులు ఏమైనా ఉన్నాయేమోనని గ్రామంలో సోదాలు చేశారు. కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న సమయంలో సరైన పత్రాలు లేని 14 ద్విచక్ర వాహనాలు స్వాదీన చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గ్రామ ప్రజలు అల్లర్లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని,యువత రాజకీయ అల్లర్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఓటు వినియోగించుకోవడం పౌరుడి ప్రాథమిక హక్కు అయితే రాజకీయ అల్లర్లకు దూరంగా ఉండటం నైతిక హక్కుగా ప్రతిఒక్కరు భావించాలని పోలీసులు సూచించారు. తనిఖీలలో వినుకొండ రూరల్ సీఐ సుధాకర్,ఈపూరు ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్, బొల్లాపల్లి ఎస్ఐ చెన్నకేశవరావు, అడిషనల్ ఎస్ఐ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఊపందుకున్న ఉపాధి పనులు

ప్రజాశక్తి-పెదకూరపాడు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పనులు ఊపుందుకున్నాయి. గ్రామాలలో పనులు లేక వలసలను నివారించడమే దీనిని యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ పథకం ద్వారా వేసవికాలంలో గ్రామాలలో పనులు దొరికే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాలు బిల్డింగులు, రోడ్లు నిర్మించడానికి కూడా ఇది బాగా ఉప యోగపడుతోంది. 60 శాతం కూలీలు, 40 శాతం మెటీరియల్ పేరుతో నిధులు వస్తున్నాయి. దీంతో అక్కడక్కడ రోడ్లు బిల్డింగులు నిర్మాణాలు చేపట్టడానికి ఈ పథకమే ప్రధాన కారణం. పొలాల్లో బోద కాలవల్లో ఏర్పడిన పూడికలు తీయడం, కందకాల్లో ఏర్పడిన కంప, ఇతర చెట్లు మట్టిని తొలగించడం. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం, పొలాల్లో కుంటలు తీయడం పనులు చేయిస్తున్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి కూడా ఉపాధి హామీ ద్వారా పని పేరుతో నిధులు జమ చేస్తున్నారు. వ్యవసాయ పనులు తగ్గ

డంతో ఉపాధి పనులకు రావటం మొదలైంది.

మండలంలో సంవత్సరానికి నాలుగు లక్షల పైగా పని దినాలు చేయాలని జిల్లా అధికారులు కేటాయించారు. పనులు లేని సమయంలో రోజుకు 4000 పని దినాలు చేయాలని డిమాండ్. మొత్తం జాబ్ కార్డులు 13,000 దాకా ఉన్నాయి. వీటిలో ఇంటి నిర్మాణానికి సంబంధించిన కార్డులు, పొలాల్లో పండ్ల తోటలు వేసుకోవడానికి కేటాయించిన కార్డులు ఉన్నాయి. సగటున రోజుకు 4000 మంది ఉపాధి కూలీలు పనులకు వస్తున్నారు. వీరికి రోజుకు రూ.270 నుంచి రూ.300 వరకు జమవుతున్నాయి.

జాబ్ కార్డులు ఉన్నవారందరూ పనికి రావాలి ఏపీవో

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన వారందరూ ఉపాధి పనులకు రావాలని పెదకూరపాడు మండల ఎపిఒ కె. కోటేశ్వరరావు కోరారు. వచ్చిన వారందరికీ పనులు చూపిస్తామన్నారు. పనులు చేయడం ద్వారా గ్రామాలకు అదనంగా నిధులు రావడానికి ఆస్కారం ఉందన్నారు.

సిఐపై మంత్రి అంబటి రాంబాబు ఫిర్యాదు

సిట్ అధికారుల విచారణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిరూరల్ సర్కిల్ సిఐ ఎం.రాంబాబు పై మంత్రి అంబటి రాంబాబు సిట్ అధికారులకు ఫిర్యాదు చేశారు. నరసరావుపేట రూరల్ స్టేషన్‌లో సిట్ అధి

కారులు, మంత్రిని ఆదివారం విచారించారు. ఎన్నికల రోజు ఎన్నికల అనంతరం గ్రామాల్లో చెలరేగిన హింసాకాండను అదుపు చేయడంలో సిఐ రాంబాబు విఫలమయ్యారని ఫిర్యాదు చేశారు సిఐ రాంబాబు ఉదాసీనంగా వ్యవహరించటం వల్లే ముప్పాళ్ళ మండలం మాదల, తొండపి గ్రామాల్లో అల్లర్లు జరిగాయని సిట్ అధి కారులకు వివరించినట్లు సమా చారం.

పెట్రోల్, డీజిల్‌ను విడిగా విక్రయించొద్దు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో శాంతి భద్రతల దృష్ట్యా అన్ని పెట్రోల్ బంకుల యజమానులు పెట్రోల్, డీజిల్‌ను విడిగా బాటిళ్లలో, క్యాన్లలో విక్రయించడానికి అనుమతి లేదని సత్తెనపల్లి సర్కిల్ సిఐ ఎం.రాంబాబు తెలిపారు. సత్తెనపల్లిలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ బాణ సంచా షాపుల యజమానులు అధిక మొత్తంలో ఎవరికైనా బాణసంచా విక్రయిస్తే సదరు సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. పోలింగ్ తర్వాత సత్తెనపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని వివిధ గ్రామాల్లో హింసాత్మక ఘర్షణలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఆంక్షలు విధించినట్లు వివరించారు.

నిత్యావసరాల వితరణ

ప్రజాశక్తి - వినుకొండ

ఆర్థికంగా వెనుక బడిన బ్రాహ్మణ కుటుం బాలకు వినుకొండ బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం జివి మాధవరావు ఆఫీస్‌లో బియ్యం,నూతన వస్త్రాలను అందజేశారు. దాతలుగా చింతల చెర్వు రాఘవేంద్ర రావు, పుట్టంరాజు నారాయణరావు, బొడ్డుచర్ల ప్రసాద్ తది తరులు వ్యవహరించారు. గత 88 నెలలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న గోగులపాటి వెంకట మాధవ రావును అభినందించినారు.

ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు

- 22 ఆఖరు తేదీ
- ప్రిన్సిపాల్ బి.రవినాయక్ ప్రకటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఈ నెల 22 ఆఖరు తేదీగా ప్రభుత్వం ప్రకటించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవి నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల (ఏపీ మోడల్ స్కూల్) నందు 2024 - 2025 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రవి నాయక్ అన్నారు. ఈ కళాశాలలో ఎంపిసి, బైపిసి,ఎంఇసి, సీఈసీ గ్రూపులు ఉన్నాయని, బోధన ఆంగ్ల మాధ్యమంలోనే జరుగుతుందని, ఆడపిల్లలకు హాస్టల్ వసతి సౌకర్యం కలదని తెలిపారు. టెన్త్ క్లాస్ పూర్తి చేసిన వారు అర్హులని, 10 తరగతిలో వచ్చిన మెరిట్ మార్కులు, ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనలను అనుసరించి సీట్లు కేటాయించనున్నట్లు, ఈ నెల 22వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి apms.apcfss.in వెబ్‌సైట్ ద్వారా చేయాలని సూచించారు.

మంత్రి విజ్ఞప్తితో ఆంక్షలు సడలింపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

మంత్రి అంబటి రాంబాబు చొరవతో పోలీసులు ఆంక్షలను సడలించారు.ఎన్నికల అనంతరం చెలరేగిన హింసాకాండ నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా సత్తెనపల్లిలో పోలీసులు 144వసెక్షన్ విధించారు. పోలీసులు దగ్గరుండి దుకాణాలు మూసివేయించారు. నాలుగు రోజులుగా దుకాణాలు పోలీసులు తెరవనీయక పోవడంతో ప్రజలు,వ్యాపారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఈ విషయం మంత్రి దృష్టికి వ్యాపారవర్గాలు తీసుకెళ్ళాయి. వ్యాపారులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను పోలీసులకు ఆయన వివరించారు. మంత్రి విజ్ఞప్తి మేరకు 144 సెక్షన్ సందర్భంగా విధించిన ఆంక్షలను పోలీసులు సడలించారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు వ్యాపారాలు నిర్వహించేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు.

సత్తెనపల్లిలో ఆంక్షలు సడలింపు అనంతరం ఉదయం పదకొండు గంటల తర్వాత మూతపడ్డ దుకాణాలు

అడుగడుగున గుంత.. వాహనం నడిచేదెలా?

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో రహ దారులు అధ్వానంగా ఉండటంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రోడ్లపై గుంటలు ఏర్పడటంతో వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పో తున్నారు. గత ఐదేళ్లుగా గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. అడుగుకో గుంట ఏర్పడటంతో అవస్థలు పడుతున్నారు. పాకాలపాడు, భృగుబండ, సత్తెనపల్లి అమరావతి, సత్తెనపల్లి రెంటపాళ్ల మధ్య రోడ్లు మరీ అధ్వానంగా ఉన్నాయి. ఎంతో మంది వాహన దారులు ఆసుపత్రి పాలవుతున్నారు. పాలకులు అధికారులు పట్టించుకోక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇకనైనా అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపునకు సహకరించాలి

ప్రజాశక్తి - తెనాలి

సాధారణ ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రజలు సహకరించాలని పట్టణ వన్ టౌన్ టూ టౌన్ సిఐలు దశరధ రామారావు, సుధాకర్ కోరారు. పట్టణంలో రెండు స్టేషన్ల పరిధిలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి బైండ్ ఓవర్ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ, తెనాలి డిఎస్పి ఆదేశాల మేరకు పలుసార్లు పట్టణంలో కవాతు నిర్వహించామని, కౌంటింగ్ సమయంలో కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేవిధంగా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. వచ్చేనెల 4న ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న సందర్భంగా పెట్రోల్ బంకుల్లో వాహనాలలో మాత్రమే పెట్రోల్ కొట్టే విధంగా, క్రాకర్ షాపుల్లో మందు గుండు సామగ్రి అమ్మకూడదని నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు. కొత్త వ్యక్తుల సంచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. లాడ్జిలు, హెూటల్స్ లో తరచూ చెకింగ్ ఉంటుందని, ఎన్నికల కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరుగుటకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రజాశక్తి - తాడికొండ

ప్రజలు తాత్కాలిక ఆవేశాలకు లోను కాకుండా శాంతియుతంగా వ్యవహరించి గ్రామంలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడేందుకు సహకరించాలని తుళ్లూరు డిఎస్పి ఈ అశోక్ గౌడ్ సూచించారు. తాడికొండ మండలం నిడుముక్కల గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో వివాదాలు జరిగిన కారణంగా ఆదివారం ఇరు వర్గాలతో ఆయన సమావేశం నిర్వహించారు. శాంతి కమిటీ ఏర్పాటుకు కోరగా వారు కొంత సమయం ఇవ్వాలని కోరడంతో మళ్లీ సమావేశం ఏర్పాటు చేస్తామని, అప్పట్లోగా కమిటీ ఏర్పాటుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు. మీకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే పోలీసులు ఉన్నారని సమస్యను మా దష్టికి తీసుకొస్తే పరిష్కారం చేస్తాం కనుక సొంత నిర్ణయాలు తీసుకొని వివాదాస్పద పరిస్థితులకు అవకాశం కల్పించకుండా సహకరించి గ్రామంలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడేందుకు సహకరించాలన్నారు. అనంతరం గ్రామంలో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించి గ్రామస్తులకు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సిహెచ్ ప్రభాకర్, పలువురు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో ఒకటైన పెదపరిమిలో ఆదివారం పోలీసు కవాతు జరిగింది.తమిళనాడు పోలీసులు స్థానిక పోలీసులు కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల్లో కవాతు జరిపారు.జూన్ 4 వ తేదీన ఓట్ల లెక్కింపు దష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ చెప్పారు.రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని,ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తకుండా తగు సంయమనం పాటించాలని సూచించారు.సిఐ అనూరాధ,ఎస్సైలు పాల్గొన్నారు.

రేపటి నుండి ఐఎఎస్ ఫౌండేషన్ క్లాసులు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు ఈనెల 21వ తేదీ నుండి స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్‌తో కలసి ఐఎఎస్ ఫౌండేషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, స్టూడెంట్ యూనియన్ ఫర్ నేషన్ కె.సాయికుమార్‌లు పేర్కొన్నారు. స్థానిక బ్రాడీపేట యుటిఎఫ్ సమావేశ మందిరంలో సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామని, ఈ ఉచిత ఐఎఎస్ ఫౌండేషన్ శిక్షణ తరగతులకు పదవ తరగతి ఆపైన చదువుతున్న విద్యార్థులకు నిపుణులైన అధ్యాపకులు, ఉన్నత అధికారులతో ఈశిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు, విద్యార్థుల పేర్లు రిజిస్ట్రేషన్ కొరకు 7207566702, 6309481514, 868897406 నంబర్లలో సంప్రదించాలని కెఎస్ లక్ష్మణరావు, సాయికుమార్ తెలిపారు.

50 మందికి కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నగరంలోని రామనాథం చిన్నకోటయ్య శివపార్వతమ్మ వద్దుల సేవాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం 108వ నేత్ర పరీక్ష శిబిరం జరిగింది.ఈ సందర్భంగా శిబిరంలో నేత్ర పరీక్ష చేయించుకుని కళ్ళజోళ్ళు అవసరం ఉన్న 50 మందికి ఆశ్రమ నిర్వాహకులు ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు.ఈ కార్యక్రమంలో అరికపూడి విజయ్ కుమార్ సిన్హా, అరికపూడి లక్ష్మీ రత్నకుమారి, ధ్యానరత్న ఆకురాతి శంకర్రావు, స్వర్ణ వ్యాపారవేత్త ఆకురాతి ఫిరోజ్ బాబు పాల్గొన్నారు.

సినిమాలు కూడా సాహిత్యమే

ప్రజాశక్తి-గుంటూరు

సినిమాలు కూడా సాహిత్యమే అని ప్రముఖ సాహితీవేత్త ఎ.అమరాచారి అన్నారు. ఆదివారం గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో 'అమరావతి సాహితీ మిత్రులు' నిర్వహించిన సాహిత్య సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సినిమాలలో పాటలు, మాటలు, సన్నివేశ కల్పనలు వగైరా సాహిత్యమేనని అన్నారు. సినిమా పాటలలో ఉన్న సాహిత్య మాధుర్యం, అద్భుతమైన జనరంజక సౌందర్యాన్ని వివరించారు.సంస్థ అధ్యక్షులు డాక్టర్ రావి రంగారావు అధ్యక్షత వహించిన సభలో ముంతాజ్ బేగం (ఏలూరు) 'ఈ మాసం కవి' గా పాల్గొని ప్రకతి, నాన్న, అమ్మ, స్త్రీశక్తి మొదలైన అంశాలపై కవితలు వినిపించారు. అనంతరం పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన కవి సమ్మేళనంలో పూసపాటి, జి.మధు, జి.హనుమచ్ఛాస్త్రి, వి వి రావు, శరకణం కనకదుర్గ, చల్లా సత్యవతి, షేక్ రహీం సాహెబ్, రాజ్‌కష్ణ, మల్లేశ్వరరావు మొదలైన వారు కవితలు వినిపించారు. కవితా పఠనంలో 'నిక్కచ్చి కవిత'కు ఎంపికైన శరకణం సరస్వతిని, 'ఈ మాసం కవి'గా పాల్గొన్న ముంతాజ్ బేగంను సంస్థ పక్షాన సత్కరించారు. డాక్టర్ టి.సేవాకుమార్, ఇడపల పాటిచంద్రయ్య పాల్గొన్నారు.

కవులను సత్కరిస్తున్న రావి రంగారావు తదితరులు

25 ఏళ్ల తర్వాత అ'పూర్వ' కలయిక

ప్రజాశక్తి - మంగళగిరి :స్థానిక మంగళగిరి సీకే బాలుర హైస్కూల్లో ఆదివారం హైస్కూల్లో 1994 నుండి 1999 వరకు ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. 220 మంది పూర్వ విద్యార్థులకుగాను 110 మంది విద్యార్థులు సమ్మేళనంకు హాజరయ్యారు. ఎనిమిది మంది పూర్వ విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు. తొలుత ఆత్మీయ సమ్మేళనం ప్రారంభంలో వీరితోపాటు మరణించిన గురువులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు పూర్వ విద్యార్థి రేఖా నరేష్ అధ్యక్షత వహించారు. నాటి గురువులు, సిబ్బందిని, ప్రస్తుతం హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ మంచా విజయమోహనరావు మాట్లాడారు. నాటి గురువులు జె.పాండురంగారావు, డి.కనకలింగేశ్వరరావు, ఎ.రత్నబాబు, జి.యోగేశ్వరరావు, జి.నరసింహారావు, ఆర్.సైదులు, కె.అమ్మాజీ, టి.నాగేశ్వరరావు, కె.రామారావు, ఎస్.రామ హనుమాన్, పి.సాంబశివరావు పాల్గొన్నారు

ఐనవోలులో కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు :మండల పరిధిలోని ఐనవోలులో ఆదివారం కంటి వైద్యశిబిరం నిర్వహించారు.స్థానిక లూథరన్ చర్చి సహకారంతో మందడంలోని హాసిని సూపర్ స్పెషాలిటీ కంటి వైద్యశాలకు వైద్యులు,సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య పరమైన సూచనలు చేశారు.సుమారు 150 మంది వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందారు.చర్చి ఫాదర్ ఐజాక్ సామియేలు,వైద్య సిబ్బంది షేక్ భాషా, కిషోర్, ప్రియాంక, నిర్మల,కె పున్నారావు పాల్గొన్నారు.ఆరోగ్య శ్రీ కార్డు కలిగి ఉన్నవారికి మందడం లోని హాసిని సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్లో కంటి శస్త్ర చికిత్సలు అందిం చడం జరుగు తుందని డాక్టర్ షేక్ రహీం భాషా తెలిపారు.

పెన్షన్లు అందచేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

అవోపా ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అరండల్‌పేటలోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యాయంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.బ్రహ్మం అధ్యక్షతన పేదలకు పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాపిటల్ సిఇఒ పాండురంగ సురేష్, ఆర్థిక రంగ నిపుణులు కెహెచ్‌వి సతీష్ పాల్గొన్నారు. పాండురంగ సురేష్ మాట్లాడుతూ 108 మంది పేదలకు రూ.500ల చొప్పున ప్రతి నెలా పెన్షన్ ఇవ్వటం, నూతన వస్త్రాలు పంపిణీ చేయటం, పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వటం అభినందనీయమని, అవోపా ద్వారా పేదలను ఆదుకోవాలని తన వంతు సహకారం అందిస్తామన్నారు. మరొక ముఖ్య అతిథి సతీష్ మాట్లాడుతూ పేద వారు తమ కాళ్లపై తాము నిలబడేటట్లు అవోపా ద్వారా చేయూత ఇవ్వటం అభినందనీయమన్నారు. విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర అధ్యక్షులు తటవర్తి రాంబాబు, కార్యదర్శి రాచపూడి సుబ్బారావు, నగర కార్యదర్శి రాధాకృష్ణయ్య, ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ కన్వీనర్ మద్దిసాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్లు

ప్రజాశక్తి -పొన్నూరు

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలైన పోస్టల్ బ్యాలెట్ లను పొన్నూరు తహశీల్దార్ కార్యాలయంలో తగు భద్రత మధ్య వాటిని భద్ర రచుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని పొన్నూరు రిటర్నింగ్ అధికారి లక్ష్మి కుమారి ఆదివారం తెలిపారు. కాగా పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్లు ఇప్పటివరకు సెయింట్ ఆన్స్ హై స్కూల్ నందు భద్ర పరచడమైనదన్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో తహసిల్దార్ సూర్య నారాయణ సింగ్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఫణి కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, ఆర్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.

అన్నమాచార్య సంకీర్తనల పోటీ

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్ రోడ్డులోని గీతా మందిరంలో అన్నమాచార్య 616 వ జయంతి సందర్భంగా ఆదివారం పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన సేవ బందం ఆధ్వర్యంలో అన్నమాచార్యుల సంకీర్తన పోటీలు నిర్వహించారు. పోటీల్లో జూనియర్ విభాగంలో 52 మంది, సీనియర్ విభాగంలో 60 మంది పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతగా విజయవాడ ఆల్ ఇండియా రేడియో అనౌన్సర్, మ్యూజిక్ టీచర్ కెఎన్. పూర్ణచంద్రిక వ్యవహరించారు. కార్యక్రమంలో కె వసుంధర, ఎల్ కనకదుర్గ, కె శ్రీనివాసరావు, ఎ బాలచంద్రమౌళి, పి వంశీకష్ణ, కె రమాదేవి, వి లక్ష్మీ రజిని, బి శాంతి, ఎ రాజేశ్వరి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయులు సిబిఎస్ఇ పాఠ్యాంశాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో పదవ తరగతి సిబిఎస్ఇ పాఠ్యాంశంపై ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ప్రారంభ సమావేశంలో సూచించారు. చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు వేసవి సెలవులలో జెవివి వారు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి, విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కృషి చేయటం అభినందనీయం అన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు అని, ఈ-అభ్యాస్ అకాడమీ ఛైర్మన్ ఫణిపవన్ పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు యం.గేయానంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పదం పెంపొందించే విధంగా బోధన ఉండాలని సూచించారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు టి.జాన్‌బాబు, బి.ప్రసాద్ ఇతర నాయకులు పాల్గొన్నారు. సోషల్ స్టడీస్ సమన్వయకర్త కుర్రా శ్రీనివాస్, జీవశాస్త్ర సమన్వయకర్త సిహెచ్.వీరప్పయ్య, భౌతిక శాస్త్రం సమన్వయకర్త ఆర్.శివనాగేశ్వరరావు, ఆంగ్లం సమన్వయకర్తగా చావా శ్రీనివాస్ వ్యవహరించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాసులు, తదితరులు

ఉద్యోగులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రజాస్వామిక స్పృహను కలిగించటంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించేలా ఉద్యోగుల సమన్వయ కమిటీ దశాబ్దాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో కృషి చేస్తుందని ఆ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బ్రాడీపేట పిఎల్ రావు భవన్‌లోని సూర్యారావు ప్రాంగణంలో ఉద్యోగుల సమన్వయ కమిటీ రాష్ట్ర తొలి సమావేశం నిర్వహించారు. 'ముందు మనం మానవులం, పౌరులం, ఆ తర్వాతే ఉద్యోగులం' పుస్తకాన్ని ఆవిష్కరించిన తర్వాత విరసం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణంలో శాస్త్రీయ సోషలిజాన్ని ప్రచారంతోపాటు ఆచరింప చేయటం ద్వారానే దోపిడీ రహిత సమసమాజాన్ని నెలకొల్పేలా ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు పద్మజషా 'సామాజిక బాధ్యత' అంశంపై ప్రసంగించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.అంజిరెడ్డి 'భారత రాజ్యాంగం- బిజెపి వైఖరి' అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమన్వయ కమిటీ జేఏసీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ జి.డి.హనుమంతరావు 'ఉద్యోగ వికాసం' పత్రిక ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డి.ఆర్.మంజుల, సమన్వయ కమిటీ కార్యదర్శి ఎస్.ఎస్.గాంధీ, ఉద్యోగ వికాసం పత్రిక ప్రధాన సంపాదకులు ఎన్వి నరసింహారావు, టి.శ్రీనివాసరావు, ఉద్యోగ క్రాంతి సంపాదకులు ఎస్.వెంకటేశ్వర్లు, కోఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి జి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

భావ, సాహిత్య కవి డాక్టర్ రవూఫ్

జాబిల్లి పుష్పం పుస్తకావిష్కరణ సభలో పాపినేని, పెనుగొండ

ప్రజాశక్తి-గుంటూరు : సుప్రసిద్ధ విమర్శకులు సుదర్శనం అన్నట్లు డాక్టర్ రవూఫ్ రచనల్లో పద్య నిర్మాణంలో సహజత్వంతో, రమణీయంగా, ఆలోచనలను రేకెత్తిస్తాయని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక బందావన్ గార్డెన్స్ సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ కార్యాలయం ఆవరణలో ప్రముఖ రచయిత డాక్టర్ రవూఫ్ కవితా సంపుటి 'జాబిల్లి పుష్పం' పుస్తకావిష్కరణ సభ ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ కవి తన కవిత్వం ద్వారా తాను చెప్పదలుచుకున్న భావాలను సూటిగా హృదయాలను తాకేటట్లు ఉండాలన్నారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సుప్రసిద్ధ కవి డాక్టర్ ఇస్మాయిల్ వారసునిగా గత నాలుగు దశాబ్దాలుగా సాహితీ ప్రస్థానంలో డాక్టర్ రవూఫ్‌కు ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత కాట్రగడ్డ దయానంద్, ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ చిల్లర భవానీదేవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలపాక ప్రకాష్, కార్యదర్శి ఎస్ఎం సుభాని తదితరులు ప్రసంగించారు.

పల్నాడులో పోలీస్ సోదాలు

ప్రజాశక్తి - వినుకొండ : సార్వత్రిక ఎన్నికల అనంతరం ఫలితాల దృష్ట్యా అల్లర్లు, ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ముందస్తు చర్యల్లో భాగంగా నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో పోలిసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల అనంతరం వరు సగా జరుగుతున్న అల్లర్లు, ఘర్షణలను దృష్టిలో ఉంచుకొని నివారించేందుకు చర్యలు చేపడుతున్నారు. దీంట్లో భాగంగా నూజెండ్ల మండలం ఖమ్మంపాడు, సావల్యాపురం మండలంలో శానంపూడి గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటిని జల్లెడబట్టి తనిఖీలు చేస్తున్నారు. మారణాయు ధాలు, నాటు పంపులు లాంటివి ఉన్నాయేమో అన్న అనుమానంతో సోదాలు నిర్వహిస్తున్నారు. రాజకీయ విభేదాలకు పోయి అల్లర్లు ఘర్షణలకు పాల్పడకుండా ప్రజలకు కౌన్సిలింగ్ నిర్వహిం చారు. ముఖ్యంగా యువత ఇటువంటి రాజకీయ విభేదాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు నైతిక హక్కుగా భావించాలని సూచించారు. ఎక్కడైనా మారణాయుధాలు, బాంబులు ఉంటే వెంటనే సమాచారం అందిం చాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఎస్ఐలు పోలీసులు పాల్గొన్నారు.

మాచర్లలో

ప్రజాశక్తి - మాచర్ల, విపి సౌత్

సార్వత్రిక ఎన్నికల అనంతరం మాచర్లలో నెలకొన్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు పట్టణంలో 144 సెక్షన్ విధించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ, రూరల్ సీఐలు బ్రహ్మయ్య, సురేష్ ల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 28వ వార్డు, రూరల్ పరిధిలోని కంభంపాడు గ్రామంలో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహిం చారు. అనుమానితుల గృహాలను సందర్శించి గహాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మారణాయుధాలు, కర్రలు, రాడ్లు వంటి వాటిని పోలీసులు కార్డెన్ సెర్చ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. అందులో భాగంగా పట్టణం, రూరల్ గ్రామాలలో విస్తత తనిఖీలు ప్రత్యేక పోలీసు బలగాలు నిర్వహించాయి. అలాగే నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను తనిఖీలు చేశారు. పట్టణం, రూరల్ గ్రామాలలో శాంతిభద్రతలను నెలకొల్పేందుకు పోలీసు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టారు. అనుమానితులను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. రూరల్ గ్రామాలలో, పట్టణంలో పరిస్థితులు యధాతథంగా వచ్చేంతవరకు 144 సెక్షన్ ను పోలీసులు కొనసాగించనున్నారు. కొత్త వ్యక్తులపై నిఘా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎస్సైలు రాజశేఖర్, గోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రెంటచింతల

ప్రజాశక్తి - రెంటచింతల : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ముందు రోజు, ఓట్లు వేసే రోజు జరిగిన ఘర్షణలపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగానే సిట్ బృందం శనివారం రాత్రి రెంటచింతలకు చేరుకొని కొన్ని గంటలు పాటు సీసీ ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరెవరు ఎలాంటి గొడవలు చేశారని దానిపై పేర్లతో సహా ఒక నిర్ధారణకు వచ్చారు . నిందితులను గుర్తించడంతోపాటు వారి ఆధార్ కార్డు జిరాక్స్ లను సేకరిస్తున్నట్టు సమాచారం ఈనెల 13న రెంటాల గ్రామంలో టిడిపి ఏజెంట్ల పై దాడి చేయడంతో పాటు కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి వాహనాన్ని తగలబెట్టడం లాంటి ఘటనలను పాల్వాయి గేటు తుమ్మరకోట జట్టిపాలెం గ్రామాలలో ఘర్షణలు దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నారు.

వినుకొండలో పోలీస్ పహారా

పీడిత జననేత సుందరయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు నగరంలో పీడిత జననేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలు పలు చోట్ల నిర్వహించారు.

మాట్లాడుతున్న ఎన్ భావన్నారాయణ

స్థానిక మస్తాన్ దర్గా సెంటర్‌లోని కలప అడితీల వద్ద ముఠా కార్మికులు, సంజీవయ్య నగర్‌లోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాల యంలో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమాలలో సిఐటియు గుంటూరు తూర్పు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. సుందరయ్య చిత్రపటానికి తొలుత సీనియర్ ముఠా మేస్త్రీ బాజీ, సంజీవయ్య నగర్ ఆఫీసులో దీవెనరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సుబానీ, జానీ, ఆవులయ్య, శివ, పీరు, హసన్, సత్యనారాయణ, వాసు, గాబ్రియేల్‌తదితరులు పాల్గొన్నారు. అశోక్‌నగర్‌లో బ్రాడీపేట సిపియం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు ప్రసంగించారు. ఈ సంద ర్భంగా సిపియం పతాకాన్ని నాయకులు వి.సాంబశివరావు ఆవిష్కరి ంచారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు జి.రమణ, నగర కమిటీ సభ్యులు బి.సత్యనారాయణ, బి.అంజలి, యం.వెంకటనర్సయ్య పాల్గొన్నారు. పాతగుంటూరులో సిపియం శాఖ ఆధ్యర్యంలో స్థానిక సిఐటియు కార్యాల యంలో సుందయ్య వర్ధంతి సిఐటియు నాయకులు టి.శ్రీనివాస్ అధ్యక్ష తన నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పటాన్ భాషా కార్తీక్, మురళీకృష్ణ, టి.రాము, నట్రాజ్, ముత్యాలరావు, సుధీర్ పాల్గొన్నారు. అంబేద్కర్ నగర్‌లో నాయ కులు టి.రాధ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రంలో అబ్దుల్ సలీమ్, బి.కృష్ణ మూర్తి మువ్వా రాము, లక్ష్మీ ప్రసంగిం చారు. స్థానిక గుజ్జ నగుండ్లలోని సిఐ టియు కార్యా ల యం లో శాఖ కార్య దర్శి షేక్.ఖాసిం వలి అధ్యక్షతన నిర్వహించిన సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.భావన్నా రాయణ ప్రసంగించారు. జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఎ.చిష్టీ, నగర నాయకులు షేక్.బాషా, బి.సత్యనారాయణ పాల్గొన్నారు. 41వ డివిజన్ సుందరయ్యనగర్‌లో స్థానిక సిపియం శాఖ ఆధ్వర్యంలో సుందరయ్య 39వ వర్ధంతి సభ శాఖ కార్యాదర్శి షేక్.ఖాసిం షహీద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో సిపియం నగర కార్యదర్శివర్గ సభ్యులు బి.ముత్యాలరావు, జిల్లా కమిటీ సభ్యులు బి.లక్ష్మణ రావు ప్రసంగించారు. తొలుత సీనియర్ నాయకులు ఆది నికల్సన్ సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేశారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, విద్యావేత్త సింగరయ్య తదితరులు సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

టింబర్‌డిపోలో పిఎస్ సభలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

సుందరయ్యనగర్‌లో మాట్లాడుతున్న ముత్యాలరావు

పాతగుంటూరులో నివాళి